పై మెరుగులకు భ్రమసిన రాజహంస

చంద్రరేఖ సౌందర్యంముగ్దుణ్ణి చేయలేక పోయింది స్వేచ్ఛగా ప్రపంచంలో తిరగాలనుకున్న వాంఛతో ఆమె ప్రణయమును నిరాకరించాడు. తుదకు ఆమె పై పూత మెరుగులకు భ్రమ పడ్డాడు. ఆమె శీలమనేకవచమును భేధింపలేక హీనిగామారి పోయాడు రఘు.

రచయిత్రి:
ఇందిరా దేవి

మాధవరావు సామాన్య సంసారి. ఆస్తుపాస్తులు అఖండంగా లేకపోయినా గౌరవాదరణకు లోపంలేదు. శేషమాంబ మాధవరావుకు అనుకూలవతి అయిన భార్య, ఇంటిలో ఎట్టిలోటున్నా ఆమె గుట్టుగా బ్రతకడంవల్లనే పదిమందిలో పరువుగా బ్రతుకుతున్నాడు మాధవరావు.

ఆపుణ్యా దంపతుల ప్రేమఫలంగా ఒక కుమారీరత్నం లభించింది. ఆమె పుట్టుకతోనే ఆమె సుభలక్షణాలు వ్యక్తమయాయి. ఆముక్కుతీరు కనుబొమ్మల వాలు రతీదేవి అవతరించిందేమో అనుకున్నారు యిరుగుపొరుగు అమ్మలక్కలు.

మాధవరావు లక్ష్మీదేవి అవతరించింది దరిద్రం తీరిపోతుందని మురిసిపోయాడు.

ఒక సుభదినంనాడు ఆబాలికకు బారిసాల చేసుకొని చంద్రరేఖ అని పేరు పెట్టాడు.

ఆబాల దినదిన ప్రవర్ధమానంగా పెరుగుతోంది. పిల్లలంటే చీదరించుకునే పాషాణహృదయులు కూడా ఆమెను ఒక్కసారి ఎత్తుకుని ముద్దాడనిదే పోయేవారు కాదు.

చంద్రరేఖకు అయిదో ఏడు రాగానే అక్షరాభ్యాసం చేయించాడు మాధవరావు. ఆ చంద్రముఖి చిరునవ్వునవ్వినా చిన్నచిన్న పాటలు పాడినా హృదయానందంగా వుండేవి.

చంద్రరేఖ చదువుకునే బరిలో ఆడ మగా అంతాకలసి చదువుకునేవారు. అవ్వూరు అట్టే పెద్దది కాదు కనుక వేరువేరు బళ్లులేవు. బడిపంతుళ్ళకు కూడా చంద్రరేఖ అంటే అపారమైన ఆప్యాయం. ఆబర్లో చదువుకునే ఎనిమిదిఏండ్ల రఘుకుమారునకు చంద్రరేఖకు నేస్తం కుదిరింది.

రఘుకుమార్ శ్రీమంతుకుమార్ తండ్రి ఆ వ్వూరిలో ఒక పిల్ల జమీందారు. వారిదొక పెద్ద కుటుంబం.

వారిదొక పెద్ద కంతం. పంద కాళ్ళఎడ్లు వున్నాయి. వారి యిల్లు పెండ్లియిల్లులా నిత్యశృంగారంగా పచ్చతోరణాలతో విరాజిల్లేది. పిల్లాజెల్లా ఒక పాతికమంది వున్నారు. కాని కుమారు డొక్కడే ఆవంశానికి మగఅంకురం. తక్కిన వారందరు ఆడసంతానమే.

ఆటపాటలలోను, అన్నిటిలోను కుమార్ చంద్రరేఖలు కలసి మెలసి తిరిగేవారు చూపరులకు చిలకాగోరువంకలా కనిపించేవారు.

అల్లా కొంతకాలం గడిచిపోయింది.

చంద్రరేఖకు యుక్తవయస్సు వచ్చింది. మాధవరావు కుమార్తెకు వివాహంచేయాలని తహతహపడుతున్నాడు. కట్నంకానుకలు ఇచ్చి పెద్ద సంబంధాలు తీసుకువచ్చే స్థితిలోలేడు కాని మంచి సంబంధాలకోసం తెగతిరుగుతున్నాడు సీజన్ టికెట్టు తీసుకొని. ఆ ప్రయాణంలో ఒక స్నేహితుడు కలసికొని మాటలసందర్భంలో ఎందుకండీ యింతదూరం వెదుకు

తున్నారు మన రఘుకుమార్‌నకు యిచ్చి చేయకూడదా అన్నాడు.

మాధవరావు కుమార్ తండ్రి ఒకయీడువాళ్లు ఊరువాళ్లయినా ఒకరు జమీందారులు ఒకరు సామాన్యసంసారి అగుటవల్ల అన్యోన్య సంబంధం కాని జోస్తికాని లేకండా పోయింది.

చంద్రరేఖకు స్త్రీ పురుష వివక్షత తెలిసినప్పటినుంచి కుమారునే వివాహం చేసుకోవలన్న వాంఛ కలిగింది, ఆమొలక దినదినం పెరుగుతూనే వచ్చింది.

రఘుకుమార్ కాకినాడ కాలేజీలో ఇంటరు చదువుతున్నాడు క్రిష్టమస్ శెలవులకు స్వగ్రామం చేరుకున్నాడు. చంద్రరేఖ అరవిచ్చిన మల్లెపువ్వులావుందిఅప్పట్లో. ఆమెకునవనాగరికతా చిహ్నాలేమీ లేవు. ఆభరణాలు కూడా అంతగా లేవు. ఆఖరకు ముక్కు పుల్ల కూడా పెట్టుకునే స్థితిలోలేదు.

రఘు బాల్య పరిచయం చేత చంద్రరేఖను చూడటానికి వచ్చాడు. వారిద్దరుకలసి రఘు తాతగారి తోటల్లోకి షికార్లు పోయారు యితర పిల్లలతో కలసి.

రఘు తాతగారు వేసిన తోట ఒక కొండపక్కను వుంది. మామిడిచెట్లు, కొబ్బరిచెట్లు, బత్తాయిచెట్లు అనేకం వున్నా ఒకమాటు నుయ్యి కూడా వుంది. దానిలో ఏతాం కూడా వుంది. ఆతోట సంధ్యా సమయంలో చాలా మనోహరంగా వుండేది. ఆ తోటలో విహరించడానికి వెళ్లారారోజున.

చంద్రరేఖ కళ్ళు తళతళలాడుతున్నాయి. నిండుజవ్వని. రఘు పదహారేళ్ళ ఎలప్రాయంవాడు. వారిద్దరికి అన్యోన్య ఆకర్షణ కలగడం సహజం.

ఆరోజున పౌర్ణిమ పుచ్చపువ్వులా. వెన్నెల కాస్తోంది పొద్దు కూకగానే. ఆ వెన్నెట్లో కాసేపు ఆ కొండలమీద ఆడుకుని పోదామన్నాడు రఘు ఆ తోటలోనున్న సంపెంగ పువ్వునుకోసి అతడే ఆమెతలలో తురిమాడు. చంద్రరేఖకు ఒళ్లుగగుర్ పొడిచింది.

ఆ జంట ఆ పర్వతశిఖరం మీదకు పాకారు. ఆవెన్నెట్లో పార్వతీ పరమేశ్వరుల్లాకును పిస్తున్నారూపాలాల్లోవున్న గొడ్లకాపర్లకు. ఒక పాషాణంమీద కూచున్నారు. పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ 'చంద్రా! నీపెళ్ళిఎప్పుడే?' అనిఅడిగాడు



కుగవారి పశుత్వానికి బలియై మానవానికి వగచుచున్న—లక్ష్మి:
—వాహినీవారి 'దేవత'లో

రఘు ఆ సమయంలో ఆమె ఆవేద
నా ఆరాటం వర్ణనాతీరం. హృద
య భారంచేత ఏమి చెప్పడానికి
నోరురాలేదు. 'ఛా' అలా సిగ్గు
పడతావేమిటి మీ నాన్న సంబం
ధాలు మీద సంబంధాలు చూస్తు
న్నాట్టగా ఎక్కడేనా కుదిరిందా
'అన్నాడు' ఆమెను గడ్డంపట్టి తల
పైకి ఎత్తుతూ.

తలపైకి ఎత్తేసరికి చంద్రకిర
ణాలు సరాసరి ఆమె కళ్ళలో ప్రతి
భింబించాయి. అప్పటి ఆ ముఖ
సౌరభంనే చెప్పలేను. ఆ నల్లటి
కురులు ఆ ముఖంమీద చింద
లాడుతూవుంటే ఆ ఎర్రని పెదవులు
మృదువైన ఆ కపోలాలు. ఎట్టి
వానికైనా మోహం పుట్టింపక
మానవు.

తనను తన కౌగిటిలోనికి తీసు
కొని అదరిస్తాడనుకుంది చంద్రరేఖ
రఘు ఆపని చేయలేదు. అ బేల
చూపులుచూసి గాభరాపడ్డాడు.
ఆ చూపుల వెనుక దాగియున్న
భావప్రపంచం అర్థంచేసుకోలేక
పోయాడు.

కాని ఆమె ఏమంటుందో తెలు
సుకోవాలని తరచితరచి అడిగాడు.
ఆమె సహజలావణ్యం రఘువుని
ముగ్ధుణ్ణిచేయలేకపోయింది. రఘువు
తరచి తరచి 'చెప్పవుకదూ? చెప్ప
వుకదూ?' పోనీలే అని విసుపు సూ
చించేసరికి ఇక బాగుండదని.

'ఎదురుగా వున్నవాడే పెండ్లి
కొడు'కంది మందహాసం చేస్తూ
ఆమెపలుకులు ములుకుల్లాగా తగి
లా యతనికి. తృప్తి పడ్డాడు.
'నన్నా?'అన్నాడు ఆశ్చర్యంగా.

'నిన్నే రఘూ! ఏం నేను అం
దంగాలేనా? నీకు తగనా?' అంది
అతిదీనంగా'.

'పిచ్చిపిల్లా! అదికాదు నీవు
అందంగా లేననికాదు నిన్ను యిం
తవరకు సోదరిగా ప్రేమిస్తున్నాను'

అసలు నాకు పెండ్లి చేసుకొని
యీ సంసారకూపంలో మ్రగ్గాలని
లేదు. హాయిగా స్వేచ్ఛగా రాజ
హంసలా ప్రపంచంఅంతా చుట్టా
లని వుంది అన్నాడు ముభావంగా.

ఆమె అందం అతనిని
వశపరచుకోలేక పోయింది.
రఘువునకు ఉద్రేకం కలిగించ
లేనందుకు సిగ్గుపడినట్టుగా చంద్రు
డు మబ్బుచాటున దాక్కొన్నాడు.

ఆనాటికి అసమావేశం సమా
ప్తిచెందింది. తన జీవితలక్ష్యం
యిట్లు చితికి పోయినందుకు కృంగి
పోయింది చంద్రముఖి.

పద్మమునకు ప్రభాకరునకు పెం
డ్లిండ్లుచేసే ఈ మానవప్రపంచం
ఆ నిష్కలంక ప్రేమహృదయాల
మధ్య. కధలు కల్పించారు. లోకం
కాకులు అన్నారు. ఇందుకే.

కాని ఆవ్యక్తులలోవున్న భిన్న
ప్రేమతత్వాలు గుడ్డి ప్రపంచానికి
ఎట్లా తెలుసుంది.

సీతాకోక చిలుకలవలె తయా
రయ్యే పట్నవాసపుపడతుల పైపై
మెరుగులుచూసి భ్రమపడే రఘు
హృదయంలో చంద్రరేఖ స్థానం
పొందలేకపోయింది. భార్యగా
రఘు పట్నవాసపు పిల్లను కట్టుకుని
మేడిపండువంటి సంసారిక జీవితా
న్ని గడపడాలనుకుని ఏవేవో ఆకాశ
వీధిని సౌధాలు నిర్మించుకొంటు
న్నాడు. కాని బురదలో సహజ
లావణ్యంతో అలరారుచున్న
పద్మమును భేధించి అందలి మక
రందమును ఆస్వాదింపదలచుకో
లేదు.

అదీకాక వీలైతే స్వేచ్ఛగాఅవి
వాహితుడుగా వుండాలని వుండే
దతనికి. ఈ కారణాలచేత చంద్ర
రేఖ ప్రణయభిక్ష నిరాకరించాడు.

చంద్రరేఖ ప్రణయ భిక్షయిట్లు
త్రోయబడుటవల్ల ఆమె ఉత్సా
హం దిగనారింది. ప్రపంచమీద నే
విరక్తి కలిగింది. తనను ప్రేమపని
వ్యక్తిని తాను ప్రేమించి అతని
కై తపమాచరించినా అది బూడి
దను పోసిన పన్నీరువంటిదే నిష్ఫల
మగునని నిశ్చయించుకుంది.

ఈ జన్మలో ఆత్మ అతనికి అ
ర్పించింది కనుక ఆత్మహత్య చేసు
కొని అతనిలో లీనమవుదామన్నా
అతని హృదయంలో ఆమెకు రవ్వం
తయు తావులేనప్పుడు ఆమె ఆత్మకు
మాత్రం తావు ఎట్లా కలుగు
తున్నదామె సంసయం.

పోనీ తనమానము అన్యుల క
ర్పించకుండా ఈజీవితం బ్రహ్మచారి
ణిగా గడుపుదామనుకున్నా ఆధార

ము లేని లత నలుగురిపాదాల క్రింద పడినలిగిపోయినట్టు తన జీవితం భ్రష్టమవేకాని ఫలితం శూన్యం. తన హృదయమును అతని కర్పించింది. తన తనూలతను ఎవరికైనా పెనవేయుటకు సాహసించింది—

స్త్రీ హృదయంచీల్చి అది పాషాణమో నవనీతమో కనిపెట్టలేని అమాయకుడు రఘు. తళుకు బెలుకులతో పైపై పూతలతో ప్రపంచాని భ్రమపెటే నవనాగరికతా వ్యావహారంలో జలక్రీడలు సలిపే పట్నవాసపు పతులచే పూర్తిగా ఆకర్షింపబడ్డాడు రఘువు. అతని దృష్టికి అపూర్వ సహజలావణ్యయగు చంద్రరేఖ మట్టిబొమ్మలా కనుపించింది.

సర్వము కదలింపగల కాలమూర్తిచరియలు బహు చోద్యములు.

పట్నవాసపు నవనాగరికస్త్రీల ఆర్భాటములు, షోకులు, చూచి చూచి విరక్తిచెందిన ఒక భాగ్యవంతుడు, యువకుడు, చదువుకున్నవాడు చంద్రరేఖను చూసి బంగారపు బొమ్మయని మురిసిపోయాడు. ఆమెతోటిదే లోకమని తలచాడు. ఆ లక్ష్మీ అవతారాన్ని అర్ధాంగిగా పొందినవాడిదే భాగ్యమనుకున్నాడు. కాగా కట్నం అక్కరలేకండానే ఆమెను పరిణయమాడాడు వివాహమైన కొద్దికాలానికే పెద్ద ఉద్యోగి అయినాడు,

అసలే బంగారపుబొమ్మ దానికి సువాసనకలిగినట్టు అయింది ఆమె సంపద. వస్తువాహనాలతో ఇప్పుడు విద్యుల్లతలా మెరసిపోతోంది. వస్తువాహనాలు సంప్రాప్తించినాయికదా అని భర్తఎడ అనాదరణగాని, ఇంటి వ్యవహారముల లో అలసతగాని అహంభావంకాని ఆమెలో గోరంతయు లేవు. ఈ దేహము అతని కర్పించినందుకు అతనిసేవయే పరమావధిగా తలచింది. అతనికికూడా ఆమెపై అనురాగం అపరిమితంగా అభివృద్ధి కాజొచ్చింది, ఈ ఉన్నతస్థితికి ఆమె శీలమే కారణమని ఆమె అదృష్టమువల్ల నే తనకా గొప్ప ఉద్యోగం లభించిందని అతని నమ్మకం.

ఆమెను ఒక దేవతగానే చూచేవాడు అతను. అత డామెను ఆదరించినకొలది ఆమె అణకువ ఎక్కువయ్యేది. తలలోని నాలుకగా మెలగేది. సభలకు, విందులకు ఆమెను తనతోకూడా తీసుకువెడుతూ వుండేవాడు. అతడు డిస్ట్రిక్టు కలక్టరు హోదాలోకి వచ్చాడు.

ఒకసారి బీదసాదలకు అన్నప్రదానంచేయడానికి సత్రం కట్టడానికి ప్రయత్నిస్తున్నారు. దానికిశంకుస్థాపన ఈ అమృతహస్తిని చేస్తే దేదీప్యమానంగా సాగుతుందని ఆజిల్లా ప్రజలఆశ. కాగా కలెక్టరుగారి సతీమణి శంకుస్థాపన చేస్తారని పత్రికలో వేశారు.

ఆ సందర్భంలో ఒక పెద్దసభ ఏర్పాటయింది. ఆ ఉత్సవానికి చంద్రరేఖ సాధారణంగా అలంకరించుకొని వెళ్ళింది. సభా మంటపంలో, వేదికపైని నిలచి ఏదో ఉపన్యాసం చెబుతోంది. కలెక్టరుగారి సతీమణి ప్రారంభిస్తోవుంటే దానికి ల్లోటా. పెద్దపెద్దలు, జమీందారులు అనేకమంది వేనవేలుప్రజలు వచ్చారా సభకు. ఆ కూర్చున్న ప్రజల తలలనే సాంద్రమేఘముల వెనుక ఆమె మెరపుతీగలా మెరుస్తోంది. ఇరువదిరెండేండ్ల ఎలనాగ స్త్రీ మూర్తి.

ఆకుకూరలు

అవిసె – ఉస్తి – కరివేప – కామంచి – కాబేజీ – కొత్తిమిరి– కొలపాల – గుంటగలగర – గోగు – చక్రవర్తి – చామ – చింత – చిట్టి- చిలుకకూర – చుక్క – తమలపాకు – తుమ్మి – తోటకూర – దొగ్గిలి – దోస – నీరుల్లి – పుదీనా – పొన్నగంటి – బచ్చలి – బలుసు – బొద్ది – మునగ – మెంతి – వేప – సరస్వతి- సీకాయ అనే ముప్ఫయి ఒక్కరకాల ఆకుకూరల వివరాలు గలవు. ఆకుకూరల ప్రాశస్త్యాన్నివివరించే చక్కని పీఠికకూడా వున్నది.

ప్రతికోసం

రెండు అణాలు

పోష్టుబిళ్ళలు పంపేది.

ఆంధ్రభూమి బుక్కుడిపో

వేపేరి : మదరాసు.

రఘుకూడా ఆ సభకు వచ్చాడు, దూరాననుండి చూచాడు. ఆ విద్యుల్లతకండ్లరు మిరుమిట్లు గొల్పింది. రఘు విద్యావతులైన స్త్రీల పరిచయంచేతనే విసివి విసివి యింతవరకు పెండ్లి చేసుకోకుండానే వుండి పోయాడు. నిరాడంబరియైన ఆ స్త్రీమూర్తిపై వ్యామోహం కలిగింది. కాగా ఆమె పరిచయానికి ఆతురత పడ్డాడు.

ఆమె తన బాల్యస్నేహితురాలని తెలిసికొన్నాడు.

ఆమెకు తన హృదయావేదనను వ్యక్తంచేస్తూ అనేక ప్రణయ లేఖలు వ్రాశాడు ఆమెను ఆదిలో నిరాకరించినందుకు క్షమించమని ప్రాధేయపడుతూ కూడా వ్రాశాడు. ఆమెమనస్సు చలింపలేదు. ఒక జాబుకి సమాధానం లేదు. అతనికి పిచ్చి ఎత్తేటట్టుగా వుంది. అతడు తనవేషంచూసే మోహితుడైనాడని గ్రహించింది! ఆ ప్రేమ క్షణికం కదా! కాని ఒకనికి తన దేహాన్ని అర్పించినవెనుక అతన్ని మోసంచేయడం ఆమెమతం కాదు.

ఉండలేక ఒకనాడు సరాసరి రఘువు ఆమెయింటికి పోయాడు.

ఆమె తన బాల్యమిత్రుడు సోదరపాత్రుడు వచ్చాడు కదాఅని అప్యాయంగా విందుచేసింది. భోజనానంతరం ఆమాటా యీమాటా మాట్లాడుతూ ఎందుకు వచ్చినది ఆమెకు తెలియజేశాడు.

ఆమెకు అతని పరివర్తనకునవ్వు వచ్చింది. ఏమీ చెప్పలేక 'రఘూ! నిన్ను ప్రేమిస్తూనేవున్నాను కాని ఒకనికి అర్ధాంగినై వానిని వంచించడం నా మతముకాదు' అంది ఆ మాట నిశితశరంలా గుండెలోనుంచి దూసుకపోయినట్టుయింది. ఈ తెక్కునీ కెప్పుడు కలిగింది అంది.

ఆమె నోటివెంటవెలువడు ప్రతిశబ్దం అతనికి ఆశనిపాతంలా తగిలింది. గభాలున లేచి చంద్రా! క్షమించు అంటూ గబగబా నడచి పోయాడు గదిలోనుంచి.

ఆ విశాలప్రపంచంలో ఎక్కడదాగివున్నాడో ఎవరు కనుక్కోలేక పోయారు. చంద్రరేఖకోసం తపం చేస్తున్నాడేమో అమావాస్యనాటి చకోరపక్షిలా.

విజ్ఞానవిషయాలు

బ్రిటిష్ సామ్రాజ్యపు విస్తీర్ణం 13,653,751 చతురపు మైళ్ళు.

... ...

ఒక్కొక్క ఇంగ్లీషువాడు సగటున 65 సంవత్సరాలు జీవిస్తాడు.

... ...

పనామాకాలవ నిడివి 400 మైళ్లు. లండన్ మందిరాలన్నిలోకి లండన్ టవర్ అతిప్రాచీనమైనది.

... ...

బంగాళాదుంపల్లో మిక్కిలి పుష్టికరమైన పదార్థం తోలుకింద బాగా దగ్గరలో వుంటుంది. కాబట్టి బంగాళాదాంపల్ని ఒలిచేటప్పుడు సాధ్యమైనంత తేలికగా ఒలవాలి.

... ...

ప్రతి స్త్రీ ఆమె జీవితంలో మొత్తంమీద 10 మాసాలాలు అద్దంచూసుకోవడంతో గడిచిపోతుంది. ఆరేండ్లు మొదలు పదేండ్లవరకు 7 నిముషాలు అద్దంలో తన ప్రతిబింబాన్ని చూచుకుంటూ గడిపేస్తుంది.

పదేళ్ళుమొదలు పదిహేను ఏండ్లు వరకు సగటున రోజుకు ఒక పావుగంట కాలం గడుపుతుంది.

ఇరువది ఏండ్లవరకు అరగంటకాలమైనా అద్దంలో చూచుకొని శృగారించుకుంటుంది. ఇరువదిఏడు మొదలు నలుభైఏండ్లదాకా సగటున రోజుకు ఒకగంటైనా తన ప్రతిబింబం అద్దంలో చూచుకోక మానదు. ఆ తరువాత అద్దంలో చూచుకొని దిద్దుకోడం తగ్గుతుంది.

... ...

పడిశంపట్టి తుమ్ములు జాస్తీగా వస్తూవుంటే కొద్దివేడిగావుండే నీళ్ళలో ఉప్పు కరిగించి ముక్కుతో పీల్చడంమంచిది. మరి కొంచెం వేడినీళ్ళల్లో ఉప్పువేసి కరిగించి ఆ నీటితో పుక్కిలి పట్టడం కూడా మంచిది.